# సవాళ్ళతో సంఘర్షణ

## స్మారకోపన్యాసాలు
## కొన్ని ప్రధానోపన్యాసాలు

సీతారాం ఏచూరి

ప్రజాశక్తి బుక్‌హౌస్

# సవాళ్ళతో సంఘర్షణ

స్మారకోపన్యాసాలు - కొన్ని ప్రధానోపన్యాసాలు

సీతారాం ఏచూరి

# సవాళ్ళతో సంఘర్షణ

## స్మారకోపన్యాసాలు - కొన్ని ప్రధానోపన్యాసాలు


### సీతారాం ఏచూరి

తెలుగు : ఫాతిమా



### ప్రజాశక్తి బుక్‌హౌస్

ఎమ్‌హెచ్ భవన్, ప్లాట్ నెం. 21/1, అజామాబాద్, ఆర్‌టిసి కళ్యాణమండపం దగ్గర

హైదరాబాద్ -20, ఫోన్ : 040 - 27660013

90983

ప్రచురణ సంఖ్య : 1296

ప్రథమ ముద్రణ : జూలై, 2013

వెల : ₹ 100

ప్రతులకు

ప్రజాశక్తి బుక్‌హౌస్

1-1-187/1/2, చిక్కడపల్లి, హైదరాబాద్ -20. ఫోన్ : 27608107

బ్రాంచీలు

హైదరాబాద్, విజయవాడ, విశాఖపట్నం, తిరుపతి, ఖమ్మం,

హన్మకొండ, నల్గొండ, గుంటూరు, ఒంగోలు

ముద్రణ

ప్రజాశక్తి డైలీ ప్రింటింగ్ ప్రెస్, హైదరాబాద్

# విషయసూచిక


పీఠిక ........................................................................ 7

1. భారతదేశపు 12వ పంచవర్ష ప్రణాళికా క్రమానికి తిలోదకాలు .......... 11

2. ప్రభుత్వాల మార్పు గురించి ................................................ 23

3. భాష: ఒక ఐక్యతా శక్తి ...................................................... 37

4. సహస్రాబ్ది అభివృద్ధి లక్ష్యాలు: హోదా - ముందుదారి ..................... 43

5. నయా ఉదారవాదం- లౌకికవాదం -
భారతదేశంలో వామపక్షాల భవితవ్యం ..................................... 51

6. మార్క్సిజం యొక్క ప్రస్తుతాన్వయం ........................................ 63

7. ప్రపంచ పెట్టుబడిదారీ సంక్షోభం : కారణాలు- ప్రభావాలు .............. 73

8. ప్రపంచ సంక్షోభము : భారతదేశ స్పందన ................................ 91

9. విద్య వ్యాపార సరకు కాదు ................................................ 101

10. సామాజిక అణచివేత -
వర్గదోపిడీ వ్యతిరేక పోరాటాలను సమ్మిళితం చేయాలి ................. 107

11. ప్రపంచీకరణ శకంలో సోషలిజం........................................ 115

12. సోషలిజం - నేటి సవాళ్ళు ................................................ 139

13. లౌకికతత్వం - ప్రజాస్వామ్యం - రాజకీయ నైతికత .................... 145

14. ప్రపంచీకరణ, వాణిజ్యీకరణ,

మతతత్వదశలో సంస్కృతి: కొన్ని ఆలోచనలు .......................... 155

15. బహిర్గతమైన పెట్టుబడిదారీ వ్యవస్థ బలహీనతలు ....................... 165

16. విమోచన క్రమంలో తత్వశాస్త్రము, ఆస్తికవాదము ....................... 171

17. స్వతంత్ర భారతంలో మతతత్వ-ఫాసిస్టు శక్తుల పుట్టుక................. 175

18. వర్తమాన భారత రాజకీయాలలో కులము - వర్గము.................. 193

19. బూర్జువా - భూస్వామ్య పార్టీల మధ్య వైరుధ్యం ........................ 209

20. పెరుగుతున్న బోనపార్టిజం బెడద ......................................... 223

# పీఠిక

గత రెండు దశాబ్దాల వ్యవధిలో వివిధ సందర్భాలలో ప్రధానంగా ప్రముఖ వ్యక్తుల గురించి నేను చేసిన స్మారక ప్రసంగాల సంకలనం ఇది. దీన్ని ప్రచురించ వలసిందిగా నన్ను పదేపదే గట్టిగా పట్టుబట్టిన ప్రజాశక్తి బుక్‌హౌస్‌కు నేనెంతో రుణపడి వున్నాను. బోనపార్టిజం, భారతదేశంలో కులం–వర్గం ఒకదాని సరసన మరొకటి వుండటం, భాష, మతతత్వం, విముక్తి, మతవాదం, ఆర్థిక సంక్షోభాల వంటి విస్తృతమైన వేర్వేరు అంశాలకు సంబంధించినవి ఈ ఉపన్యాసాలు. సరిగ్గా ఈ కారణంగానే ఇది విభిన్న అంశాల, భావాల కలబోతగా తయారైంది. అయితే చాలా వాటిల్లో ఏకరూపత కన్పిస్తుంది. భారతదేశంలో సోషలిజం స్థాపనకు దారితీసే జనతా ప్రజాతంత్ర విజయం ద్వారా విమోచన నిమిత్తం సాగే ప్రజా పోరాటాలను ముందుకు కొనిపోయేందుకై మన లౌకిక, ప్రజాస్వామ్య గణతంత్రాన్ని సంఘటితం చేయటానికి సంబంధించినది ఈ ఏకరూపత. ఈ వ్యాసాలలో కొన్ని, ప్రపంచ స్థాయిలో పెట్టుబడిదారీ వ్యవస్థలోని సంక్షోభ అనివార్యతను, దోపిడీ తీవ్రతను ప్రతిబింబిస్తాయి, అలానే, ఒక మనిషిని మరో మనిషి, ఒక జాతిని మరో జాతి చేసే దోపిడీకి అంతం పలకటానికిగాను సోషలిజం అనివార్యతను కూడా ఇవి ప్రకటిస్తాయి.

మార్క్సిస్టు ఆలోచనా విధానం మొత్తం కేవలం ఆర్థిక రంగానికి, రాజకీయాలకు– అంటే రాజకీయార్థిక రంగానికి మాత్రమే వర్తిస్తుందని చెబుతుంటారు. మార్క్సిజాన్ని కుదించి మరుగుజ్జుగా మార్చే యత్నంలో భాగంగా తరచు దానిపై ఇలాంటి ముమ్మర దాడులు జరుగుతున్నాయి. శాసన సంబంధాలుగానీ, రాజకీయ రూపాలుగానీ తమంతట తాముగా, లేదా, మానవ మేధస్సుయొక్క –హెగెలియన్ భావవాదపు ముగింపు– సాధారణ ప్రాతిపదికపై అవగాహన కావు. ఈ మొత్తాన్ని పౌర సమాజం అనే పదబంధంతో హెగెల్ స్వీకరించాడని మార్క్స్ తన సుప్రసిద్ధ రచనయైన హెగెల్ న్యాయశాస్త్ర తత్వంలో పేర్కొంటాడు. దీనికి భిన్నంగా మార్క్స్ తర్కిస్తూ, యీ రాజకీయ, శాసన నిర్మాణపు మూలాలు జీవితపు భౌతిక స్థితిగతులలో ఇమిడి వున్నాయని, ఆ రకంగా హెగెల్ 'పౌర సమాజ' నిర్మాణ రూపం రాజకీయార్థ శాస్త్రాన్ని వాంఛిస్తున్నదన్న నిర్ధారణకు వస్తాడు. జీవితపు భౌతిక ప్రాతిపదికనూ, తత్ఫలితమైన సామాజిక స్థితిగతులను నొక్కి చెప్పటాన్ని మాత్రమే తీసుకుని మరో ఆర్థిక సిద్ధాంతంగా మార్క్సిజాన్ని కుదించే సంకుచిత వ్యాఖ్యానాలు తరచుగా వెలువడుతున్నాయి. మానవ ఉనికికి, అభివృద్ధికి సంబంధించిన పాదార్థిక పరిస్థితులను అధ్యయనం చేయాలని మార్క్సిస్టులు వాంఛిస్తారు. బహుముఖీనమైన మానవ కార్యకలాపాలను మరింత సమగ్రంగా అవగాహన చేసుకోవాలను కోవటమే ఇందులోని పరమార్థం. కనుకనే, మార్క్సిజం సృజనాత్మక శాస్త్రం. మానవ కార్యకలాపాల సమస్త భావనలను, సృజనాత్మకతను అవగాహన చేసుకోవాలని అది కోరుతుంది. కనుకనే రాజకీయార్థ శాస్త్రమనే సంకుచిత స్రవంతిలోకి దీనిని మళ్ళించలేరు. 'మానవ సంబంధమైనదేదీ నాకు పరాయిది కాదని', ఒక సందర్భంలో మార్క్స్ చాలా గొప్ప మాట చెప్పాడు.

మార్క్సిస్టు ఆలోచనా విధానానికి వున్న యీ స్వభావము, సహజత్వము కారణంగానే ప్రతి దృగ్విషయాన్నీ, అంటే, సౌందర్య శాస్త్రము, తర్క గణితాది శుద్ధ శాస్త్రములు, కళలు, సాహిత్యము, భాషలు, సంస్కృతి వగైరాలను అవగాహన చేసుకోవటంలో దీని జాడలు కన్పిస్తుంటాయి. ఈనాడు మానవ కార్యాచరణకు సంబంధించిన ప్రతి అంశంలోనూ మార్క్సిస్టు దృక్పథం, పద్ధతుల నిలకడయైన అన్వయాన్ని మనం గమనించవచ్చు.

ఏదియెలా వున్నప్పటికీ, అద్భుతమైన రీతిలో మార్క్స్ స్వయంగా యిలా చెప్తాడు: తత్వశాస్త్ర కర్తవ్యం కేవలం ప్రపంచం గురించి వ్యాఖ్యానించటం కాదు, ప్రపంచాన్ని మార్చటం. మార్క్సిజం చెప్పేదంతా యిదే –అత్యుత్తమమైన దాని కోసం ఈ ప్రపంచాన్ని మార్చాలి. మానవ చరిత్రలోనే మొట్టమొదటిసారిగా ఏ తరహా దోపిడీ నుంచైనా విముక్తి కలిగించే సామాజిక వ్యవస్థను నెలకొల్పడం ఈ మార్పు. అత్యుత్తమ మానవ జీవి సృష్టి కోసం, నూతన సమాజ సృష్టి కోసం, వినూతన ప్రపంచ సృష్టి కోసం మార్క్సిజం నిలబడుతుంది. కనుక మార్క్సిస్టులు నూతన ప్రపంచ సృష్టి కోసం పోరాడుతారు, వారు తిరుగులేని ఆశావాదులు.

ఈ సంపుటిలో చేర్చిన ప్రసంగాలలో, సంబంధిత అంశానికి లేదా విషయానికున్న పరిధులకు లోబడే పైన చెప్పిన భావనను వ్యక్తంచేసే ప్రయత్నం జరిగింది. అయితే, విషయ ప్రాధాన్యత రీత్యా, అలానే, వీటిని ప్రతిభావంతంగా వ్యక్తం చేయటంలో నా శక్తి చాలని దృష్ట్యా ఈ ప్రయత్నం తగినంతగా లేకపోవచ్చు. ఇటువంటి అరకొరలను దయతో సహించవలసిందిగా ముందుగానే నేను పాఠకులను కోరుతున్నాను.

ఈ సంకలనాన్ని కూర్చినందుకుగాను కొండూరి వీరయ్యకు నేను కృతజ్ఞతలు తెల్పుకుంటున్నాను. నా వుచ్చారణను పూర్తిగా గ్రహించి యీ సంకలనంలోని అత్యధిక భాగానికి అక్షర రూపమిచ్చిన సుమకు నేను రుణపడి వున్నాను.

అత్యంత శ్రమతోనూ, ఓర్పుతోనూ ఈ సంకలనానికి సంపాదకత్వ బాధ్యతలను నెరవేర్చిన అనీస్ చిస్తికి నేను సర్వే సర్వత్రా రుణపడి వుంటాను. ఈ సంకలనం వెలుగులోకి వచ్చేలా నన్ను గట్టిగా పట్టుబట్టిన ప్రజాశక్తి బుక్‌హౌస్ సంపాదకులు జి. విజయరావుగారికి కూడా నేనెంతో రుణపడి వున్నాను.

**- రచయిత**

# 1

# భారతదేశపు 12వ పంచవర్ష ప్రణాళిక - ప్రణాళికా క్రమానికి తిలోదకాలు

**వి**.పి.చింతన్ ఇరవై ఐదవ స్మారక ప్రసంగాన్ని చేయవలసిందిగా నన్ను కోరటం నిజానికి ఎంతో గౌరవంగా భావిస్తున్నాను.

కామ్రేడ్ విపిసీగా సుపరిచితుడైన ఆయన 1939లో కమ్యూనిస్టు పార్టీలో చేరి తొలుత ఒకప్పటి మద్రాసు ప్రెసిడెన్సీలోనూ, భాషాప్రయుక్త రాష్ట్రాలు ఏర్పడిన అనంతరం తమిళనాడులోనూ పార్టీని నిర్మించి, అభివృద్ధి పరచడంలో అగ్రగామి పాత్ర వహించారు. ఆయన పనితీరును సవివరంగా అందుబాటులోకి తెచ్చినట్లయితే ప్రస్తుత తరానికి చెందిన నేటి కమ్యూనిస్టులకు స్ఫూర్తిదాయకంగా వుండగలదు. ఆరు, ఏడు దశకాల్లో అత్యంత ధైర్యంతోనూ, తిరుగులేని అంకితభావంతోనూ శ్రామిక వర్గాన్ని ఆయన సంఘటితం చేసిన తీరు దాదాపుగా ఒక ఐతిహాసిక గాథను పోలివుంటుంది. 1973లో అసాంఘిక శక్తుల హంతక దాడులను ఆయన ఎదిరించిన తీరూ, మృత్యు కోరలనుంచి తప్పుకున్న విధమూ అపూర్వ సాహసానికీ, సంకల్ప బలానికీ సాక్ష్యంగా నిలచాయి. అంతేకాక, నా తరానికి చెందిన పలువురు భారత కమ్యూనిస్టు వుద్యమంలో చేరి దాని పురోగతికి అంకితం అయ్యేలా ప్రోత్సహించాయి.

---

*వి పి చింతన్ ఇరవై ఐదవ స్మారక ప్రసంగం-2012*

1987 నుంచి పార్టీ కేంద్రంలో అంతర్జాతీయ విభాగం బాధ్యతలను నిర్వర్తిస్తున్న నేను విదేశాలలోని సోదర కమ్యూనిస్టు పార్టీల ఆహ్వానం మేరకు పంపించే ప్రతినిధి బృందాలను సమన్వయపరచి చెప్పవలసిన నాలుగు మాటలు చెప్పి పంపేవాడిని. మాస్కోలో జరిగే మేడే వుత్సవాలలోనూ, తదనంతరం నిర్వహించే అంతర్జాతీయ కార్మికసంఘ సదస్సులోనూ పాల్గొన వలసిందిగా కామ్రేడ్ విపిసీని కోరటం జరిగింది. భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) విజ్ఞప్తి మేరకు సోవియట్ పర్యటనకూ; లెనిన్‌గ్రాడ్, స్టాలిన్‌గ్రాడ్‌ల సందర్శనకు ఆనాటి సోవియట్ యూనియన్ కమ్యూనిస్టు పార్టీ ఏర్పాట్లు చేసింది. ఆవిధంగా విపిసీ స్టాలిన్‌గ్రాడ్‌ను సందర్శించి వైద్యులు వద్దంటున్నప్పటికీ అమరవీరుల స్మారక కట్టడంపైకి ఎక్కారు, దానితో తీవ్రమైన గుండెపోటు వచ్చి ఆయన ప్రాణాలను హరించింది. ఆయన సోవియట్ యూనియన్ పర్యటనకు ఏర్పాట్లు చేసింది నేనేగదా అన్న అపరాధ భావన యీనాటికీ నన్ను వెంటాడుతూనే వున్నది.

ఆయన నేతృత్వంలో సాగిన అనేకానేక కార్యకలాపాలలో శ్రామిక వర్గం, అదేవిధంగా శ్రామికుల్లోని అన్ని తరగతుల ప్రజల జీవనస్థాయి మెరుగుదలకు, హక్కుల విస్తరణకు సాగించిన అవిశ్రాంత పోరాటం ఒకటి. తత్ఫలితంగా దాదాపు దశాబ్ది కాలంపాటు జైళ్ళలో గడిపాడు, కొంతకాలం రహస్య జీవనాన్ని సాగించాడు. శ్రామిక ప్రజల మెరుగైన జీవనం కోసం సాగే పోరాటాన్ని సోషలిజం స్థాపనకు సాగే పోరులో అంతర్భాగంగా చేయడమే విపిసీ కృషికి పరమార్థంగా వున్నది, అదేవిధంగా ఈనాటి మార్క్సిస్టు పార్టీ అజెండాలో కేంద్ర బిందువుగా వున్నది. ఈ పూర్వ రంగంలో విపిసీ జ్ఞాపకార్థం చేసే ఇరవైఐదవ స్మారక ప్రసంగంలో భారతదేశంలో ప్రణాళికా క్రమానికి సంబంధించిన వర్తమాన పరిణామాలను, ప్రత్యేకించి 12వ పంచవర్ష ప్రణాళికకు సంబంధించిన అంశాలను చెప్పుకోవటం సమంజసంగా వుంటుంది. కోట్లాదిగా వున్న మన శ్రామిక జనుల జీవన ప్రమాణాలను పెంచడంలో ప్రణాళికా క్రమం కీలకమని చెప్పటం జరుగుతున్నది.

## 2

భారతదేశపు 12వ పంచవర్ష ప్రణాళికకు కేంద్ర మంత్రివర్గం యిటీవలనే తన ఆమోదాన్ని తెలిపింది. ప్రణాళిక ఆమోదాన్ని ఖరారు చేసే అధికారం కలిగిన జాతీయ అభివృద్ధి మండలి (ఎన్‌డిసీ)లో యిప్పటికింకా దీనిని ప్రవేశపెట్టి చర్చించడం జరగలేదు. భారత దేశంలోని అన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రులు దీనిలో వుంటారు, ఆవిధంగా అది

అసలుసిసలైన సమాఖ్య నిర్మాణాన్ని కలిగివుంటుంది. ప్రణాళికను ఖరారు చేసే రాజ్యాంగాధికారాన్ని కలిగివున్న సంస్థయిది. కాగా ఎన్‌డిసి సమావేశం జరిగే తేదీ యిప్పటివరకు నిర్ణయం కాలేదు, కేంద్ర మంత్రివర్గం ఆమోదించిన పత్రం యిప్పటికింకా ప్రజలకు అందుబాటులోకి రాలేదు. కనుక, మనం ప్రధానంగా 2011 అక్టోబరులో భారత ప్రణాళికా సంఘం విడుదల చేసిన అంచనా పత్రంపై ఆధారపడి 12వ ప్రణాళికపై చర్చ జరపాల్సి వుంటుంది. వాస్తవానికి 2012 ఏప్రియల్ 1 నుంచి ప్రారంభమయ్యే యీ ఆర్థిక సంవత్సరం నుంచే ప్రణాళిక రథ చక్రాలకు కదలిక రావాల్సివుంది. కాగా, 2011-12లో ప్రణాళికా రహిత సంవత్సరం వైపుగా మనం వెళ్తున్నట్లుగా అనిపిస్తున్నది.

వాస్తవానికి, యిప్పటికింకా పూర్తి రూపాన్ని సంతరించుకోని యీ పత్రం ప్రణాళికకు చెప్పే నిర్వచనంలో మార్పును సూచిస్తున్నది. స్వంత ప్రయోజనాలకన్నా సామాజిక శ్రేయస్సుకు అధిక ప్రాధాన్యతను యిచ్చే అభివృద్ధి అజెండాకు ప్రణాళిక సాధనంగా వుండాలన్న భావనను మార్చటానికి పూనుకున్నది. ప్రణాళిక అనేది ప్రభుత్వ నియంత్రణలను కుప్పకూల్చి, నిబంధనలను నీరుకార్చి ప్రైవేటు పెట్టుబడులకు వీలు కల్పించాలని నయా ఉదారవాద సంస్కరణల క్రమం నొక్కిచెప్తున్నది. ప్రైవేటు పెట్టుబడులకు వీలు కల్పించటంపట్ల ఎలాంటి వ్యతిరేకత లేదు, అయితే, బృహత్తరమైన సామాజిక-ఆర్థిక లక్ష్యాల సాధన నిమిత్తం యిలాంటి పెట్టుబడులను సమీకరించే సాధనంగా ప్రణాళికా క్రమం వుండాలి. దీనిని విస్మరించినట్లయితే ప్రణాళిక లక్ష్యాన్ని తోసిపుచ్చటమే కాగలదు.

1950 మార్చిలో భారత ప్రభుత్వం ఒక తీర్మానం ద్వారా ప్రణాళికా సంఘాన్ని ఏర్పాటు చేసి, దాని కర్తవ్యాన్ని యీ దిగువ విధంగా నిర్దేశించిందన్న విషయాన్ని యీ సందర్భంగా గుర్తు చేసుకోవటం వుపయుక్తంగా వుంటుంది:

"భారత రాజ్యాంగం నిర్ధిష్టమైన మౌలిక హక్కులను భారత పౌరులకు హామీ యిస్తున్నది, అదేవిధంగా రాజ్య విధానానికి సంబంధించి నిర్ధిష్టమైన ఆదేశిక సూత్రాలను వుద్ఘాటిస్తున్నది, ప్రత్యేకించి, న్యాయత్వము, సామాజికము, ఆర్థికము, రాజకీయము వంటి జాతీయ జీవనంలోని అన్ని వ్యవస్థలు సమర్ధవంతంగా వుండేలా కాపాడి, రక్షించటం ద్వారా ప్రజల శ్రేయస్సుకు రాజ్యవ్యవస్థ పాటుపడాలి; యితరేతరమైన వాటితోపాటు వీటిని రక్షించడానికి కూడా రాజ్యం తన విధానాన్ని రూపొందించు కోవాలి:

1) “పౌరులందరూ, అంటే, స్త్రీ పురుషులు తగిన జీవితాధారాలకు సమాన హక్కును కలిగి వున్నారు;

2) సార్వత్రిక శ్రేయస్సుకు అత్యుత్తమంగా వుపయోగపడేలా సామాజిక వనరుల యాజమాన్యాన్నీ, అదుపునూ పంపిణీ చేయటం జరుగుతుంది;

3) ఆర్థిక వ్యవస్థ పనితీరు సంపద కేంద్రీకరణకూ, ఉత్పత్తి సాధనాలు సార్వత్రిక హానికీ దారి తీసేవిగా వుండబోవు”.

మొట్టమొదటి పంచవర్ష ప్రణాళిక ముసాయిదా సాధారణ చర్చ నిమిత్తం దేశ ప్రజలను వుద్దేశించి దిగువ విధంగా వ్యాఖ్యానించింది:

“ప్రజాతంత్ర రాజ్యంలో ప్రణాళిక అనేది ఒక సామాజిక క్రమం, కొంతమేరకు ప్రతి పౌరుడూ దీనిలో పాల్గొనే ఆవకాశాన్ని కలిగి వుంటాడు......ఈ ముసాయిదా అనేది సాధ్యమైనమేర విస్తృత ప్రజా చర్చకు వుద్దేశించిన పత్రం.... దానితోపాటే పార్లమెంటు సభ్యుల అభిప్రాయాలను కూడా తెలుసుకుంటుంది.

“ఏదియేమైనప్పటికీ పైన పేర్కొన్న దానికి వ్యతిరేక దిశలో సన్నద్ధం కావలసిన అవసరం దేశానికి వున్నది. సిగ్గు పడాల్సిన విషయం ఏమంటే, వామపక్ష పార్టీలు పదేపదే డిమాండు చేసినప్పటికీ 12వ పంచవర్ష ప్రణాళిక గురించి భారత పార్లమెంటు యిప్పటి వరకు చర్చించలేదు. ప్రస్తుత ప్రణాళిక ప్రక్రియ ప్రభుత్వ–ప్రైవేటు–భాగస్వామ్య (పిపిపి)మనే ఆలోచనను కలిగివున్నట్లుగా కన్పిస్తున్నది. కొన్ని సంవత్సరాలుగా యీ పరిణామం చోటుచేసుకున్నది. ప్రణాళికలో పేర్కొన్న మౌలిక సదుపాయాల రంగానికి అవసరమైన పెట్టుబడులను, “ప్రభుత్వ పెట్టుబడులు, పిపిపిలు, ప్రత్యేకించి ప్రైవేటు పెట్టుబడుల కలయికద్వారా”, సమీకరించటం జరుగుతుందని 11వ ప్రణాళిక ప్రారంభంలో అప్పటి ఆర్థిక మంత్రి 2007లో పేర్కొన్నాడు. ఈ తరహా ప్రైవేటు పెట్టుబడులను రాబట్టటానికిగాను, “ప్రభుత్వ వ్యయాన్ని పరిమితం చేయటం ద్వారా ద్రవ్య అంతరాన్ని సృష్టించాలి. అంతేకాక, ప్రైవేటు పెట్టుబడులను ఆకర్షించటానికేకాక, ఉనికిలోకి వచ్చిన సంపదల నిర్వహణ కోసం మనం పన్నును విధించటంతోపాటు, హేతుబద్ధమైన వినియోగ రుసుమును వసూలు చేయాలి”. దేశ వనరులను “ఉమ్మడి శ్రేయస్సుకు ఉపయోగించాలన్న” తొలుతటి తీర్మానపు దృఢనిర్ణయానికి ఒక్క దెబ్బతో తిలోదకాలు యిచ్చినట్లయింది.

ఈ రకమైన పిపిపీ పథకాలన్నీ వినియోగ రుసుం పెంపుదలకు దారితీసి పేద ప్రజలకు ప్రకటిత సౌకర్యాలు సైతం అందుబాటులోకి రాకుండా పకడ్బంధీగా

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/book/Savallato+Sangharshana**

* * *